కథామాంత్రికుడు

# గోపిని కరుణాకర్

## కథలు






**గోపిని కరుణాకర్:** చిత్తూరు జిల్లాలోని తిరుమలకొండమీద పుట్టారు. తల్లిదండ్రులు గోపిని కళ్యాణమ్మ, గోపిని హనుమంతునాయుడు. అకాడమిక్ చదువుల కన్నా లోకాన్ని, సాహిత్యాన్ని, సినిమాల్ని ఎక్కువగా చదివారు. అధ్యయనం చేశారు. సినిమాలు చూడటం, పుస్తకాలు చదవటం చిన్నప్పట్నించి వున్న ఆసక్తి. ఆ ఊపులోనే ఎనిమిదో తరగతిలోనే ఓ నవల రాశాడు. ఇంటర్లో ఉండగా ప్రేమ కవిత్వం రాశాడు. సినిమా ఉంటే ఉన్న తపన, ఆసక్తి, ఆర్తి జీవితాన్ని అనేక మలుపులు తిప్పింది. కాలేజీ రోజుల్లో నాటకం రాశాడు. తర్వాతి రోజుల్లో మాత్రం కథ, కవిత్వం అతని రచనా వ్యాసంగంలో ప్రధాన భాగమయ్యాయి. సినిమా అతని వృత్తి, ప్రవృత్తి అయ్యింది. అసిస్టెంట్ డైరెక్టర్‌గా కరుణాకర్ తొలి సినిమా భారతి రాజా దర్శకత్వంలో రూపొందిన 'కరుత్తమ్మ' (1994లో). తర్వాత కాలాన శ్రీరాములయ్య, జయం మనదేరా,అవును– వాళ్ళిద్దరూ ఇష్టపడ్డారు, దొంగరాముడు అండ్ పార్టీ, కొంచెం టచ్‌లో వుంటే చెపుతాను, పెళ్ళయిన కొత్తలో, గుండె ఝల్లుమంది, ప్రవరుడు చిత్రాలకు అసిస్టెంట్ దర్శకునిగా పనిచేశారు. కొన్ని టీవీ సీరియల్స్‌కి కథ, స్క్రీన్‌ప్లే సమకూర్చారు. రచయితగా కరుణాకర్ తొలి కథ 'వంగిన మొక్క'. 1991లో ఆంధ్రప్రభలో అచ్చయ్యింది. తర్వాత తెగిన గాలిపటం, దేవర ఎద్దు, దుత్తలో చందమామ, కానుగపూల వాన, బారతం బొమ్మలు మొదలయిన కథలు రాశాడు. అనేక కథలకు బహుమతులు, పురస్కారాలు వచ్చాయి. 'దుత్తలో చందమామ' కథకు ప్రతిష్టాత్మకమైన 'కథా అవార్డు' లభించింది. భారతీయ ప్రాంతీయ భాషల్లో వచ్చిన ఉత్తమ కథల సంకలనం 'కథా స్టోరీ కలెక్షన్–1999'లో ఆంగ్లంలో అచ్చయింది. ఇంగ్లీషులోకి ఈ కథని ప్రణవ మంజరి అనువాదం చేశారు. కరుణాకర్ కథలు వివిధ సంకలనాలకు ఎంపికయి అచ్చయినాయి. అతను రాసిన 'దీపం చెప్పిన కతలు' కన్నడంలోకి అనువాదమయ్యాయి. 'మా తిరుపతి కొండ కథలు' పాఠకుల ఆదరాభిమానాలు పొందాయి. ఇప్పటివరకు రెండు పుస్తకాలు వచ్చాయి. ఒకటి: బారతం బొమ్మలు, రెండు: దీపం చెప్పిన కతలు. ఈ రెండు పుస్తకాల్ని తొలుత ఎమెస్కో బుక్స్ ప్రచురించింది. తెలుగు పాఠకులు ఎంతో ఇష్టంగా ఈ కథల్ని చదివారు. మరల మరల చదవాలనిపించే ఈ కథలు కథాసాహిత్య విమర్శకుల మన్ననలు పొందాయి. కరుణాకర్ కథనకౌశలం విలక్షణమైనది. కథ చెప్పడంలో అతనిది ప్రత్యేకమైన కంఠస్వరం. ఆ స్వరమే ఒక ఆకర్షణ. మనోహరమైన కథాకథనం పట్ల మక్కువతోనే కరుణాకర్ కథల వెంట పాఠకులు ప్రయాణిస్తారు.

### కథా మాంత్రికుడు

# గోపిని కరుణాకర్

### కథలు

(జాతీయస్థాయి కథా అవార్డుల్ని, ప్రపంచస్థాయి ప్రసిద్ధ కథలతో
సమానంగా గౌరవాన్ని పొందిన కథలు)

పాలపిట్ట-బుక్స్
హైదరాబాద్

**Katha Mantrikudu**

**GOPINI KARUNAKAR**

**Kathalu**

Cell: 9985123101
karanchowdary9@gmail.com

© Author

| | | |
|---|---|---|
| Cover Design | : | Naseer Shaik |
| First Edition | : | March 2012 |
| For Copies | : | Palapitta Books<br>16-11-20/6/1/1<br>403, Vijayasai Residency<br>Saleem Nagar, Malakpet<br>Hyderabad - 500 036<br>Phone: 27678430<br>palapittabooks@gmail.com |
| Printed at | : | Charita Impressions<br>Azamabad, Hyderabad<br>Ph. 040-27678411 |
| Price | : | ₹ 150 |

# బాలత్వం బొమ్మలు

(కథలు)

# కథానుక్రమం

1. దేవరెద్దు ........................................................ 23

2. మా బొజ్జత్త మొగలాయితనం ........................................ 32

3. చెరువుకోళ్ళు ........................................................ 40

4. దుత్తులో చెందమామ ................................................ 50

5. బారతం బొమ్మలు... ................................................ 64

6. కానగపూల వాన .................................................... 81

7. నీటిగాజులు .......................................................... 99

# దేవరెద్దు

మసక మసక చీకట్లో పాణాలను అరచేతుల్లో పట్టుకోని
పరిగెత్తతా వుండాను
దేవరెద్దు రంకెలేస్తా వస్తావుండాది
దాని కండ్లు సుక్కల్లా మెరస్తావుండాయి
పాములా బుసపెడతావుండాది
మెళ్లోని మువ్వలు గణగణా మోగుతావుండాయి
తోకను పైకెత్తి
దుమ్మును పొగలా రేపుకొంటా
కసిగా కుమ్మెయ్యడానికి కొమ్ముల్ని ఇసరతావుండాది
బలమంతా కాళ్లల్లోకి తీసుకోని పరిగెత్తతావుండాను
వళ్ళంతా చెమటలు పోసినాయి
నోరు పిడసకట్టింది
బొటనవేలికి రాయి తగిలింది
నెత్తురు బొటబొటా కారతావుండాది
అరికాల్లో ముల్లు ఇరిగింది. "అబ్బా...నొప్పి".
దేవరెద్దు కొమ్ముల్ని ఇసరతా వచ్చేస్తా వుండాది.
"దేవరెద్దు సంపేస్తింది... కాపాడండ్రోయ్... కాపాడండ్రోయ్" గొంతు
చించుకొని అరస్తావుండాను.
ఎవురికి వినపడడం లేదు.
కాలుతీసి కాలుపెట్టేదానికి కష్టంగా వుండాది.
కుంటతానే పరిగెత్తతా వుండాను.
చిట్లాగాలిలో ఎండినాకులా పల్టీలు కొడతావుండాను

ఎంత పరిగెత్తినా అడుగుముందుకు పడడం లేదు
దేవరెద్దు దెగ్గిరికొచ్చేసింది
ముందుకు అడుగేద్దామంటే దారిలేదు
నా ముందర పెద్దబాయి
నిండుగా నీళ్లతో తొణకతావుండాది
తిరిగి చూస్తే, మిందకొచ్చేసింది దేవరెద్దు
ముందు జూస్తే బాయి
ఎనక జూస్తే దేవరెద్దు
ఎగిరి బాయిలో 'దబీమని' దూకితి.

***

నీళ్లల్లో 'దబీమని' మునగాల్సిన బకెటి, 'టంగ్.... టంగ్'మంటా రాళ్ళకు తగులుకోని నొక్కులు పోయింది. బకెట్లోకి చారెడు నీళ్లు రావడం లేదు.

చేదబాయిని గోకిగోకి కుడితి బానను నింపతా వుండాను. గొడ్ల కొట్టంలో ఆవు "అంబా"ని అరస్తావుండాది.

రాత్తిరి బాగా నిద్దరపట్టేసింది. మాయమ్మ లేపేంతవరకు మెలకువ రాలేదు. బాగా లేటైపూడిసింది. పాలుపిండి సెంటరకు పొయ్యల్ల.

ఆవును పట్టకొచ్చి కుడితి తాపి కొట్టాంలో కట్టేస్తి.

ఎద్దుల్ని తీసి చింతచెట్టు కింద కట్టేద్దామని పట్టకపోతావుండాను.

పలపలా నాలుగు చినుకుల రాలె!

తలెత్తి చూస్తి,

ఏడున్నాయో గుంపులు గుంపులుగా వచ్చి పాలకొండమింద వాలినాయి మోడాలు.

"ఈ పొద్దు తప్పకుండా వానొస్తిందని" మొనుసులో అనుకొంటి.

ఎద్దల్ని చింతచెట్టు కింద కట్టేసి మాయమ్మ దెగ్గిరికిపోతి. మాయమ్మ గొడ్లకొట్టంలో పేడకల్లుతీసి పుడకలో ఏస్తావుండాది.

"మ్మా...మ్మా...ఇట్టరా సూద్దువు" చేయి పట్టుకొని గబగబా మాయమ్మను ఈదిలోకి ఈడ్చుకొస్తి.

"పాలకొండమింద గొర్రెల్ని మందలు మందలుగా తొలినట్లుండాయి గదా మోడాలు. ఈ పొద్దు తప్పకుండా వానొస్తింది" అంటి మోడాల్ని చూపిస్తూ.

ముందు మోడాలు కల్లా జూసి, మల్ల నా కళ్లల్లోకి చూసి "వాన కురిస్తిందో, లేదో

తెలవదుగాని నీ కండ్లల్లో వాన కురుస్తావుండాదిరా" అనింది.

ఎన్నిరోజులైంది మోడాల్ని చూసి.

అత్తింటినుంచి వచ్చిన ఒక్కగానొక్క చెల్లిని చూసినట్టుంది మోడాల్ని చూస్తావుంటే.

"తలకోన మీద వాన దిగినట్టుండాది" తలకోన మూలకల్లా జూసి అనింది మాయమ్మ.

"తలకోనమింద వానదిగితే మనకు గ్యారంటీగా వానపడితింది. ఎంగట్రవణసామీ! కరువుతీరా వానకురవల్ల, మా గాదె వడ్లగింజలతో నిండల్ల. నీ కొండకొచ్చి మొక్కు తీర్చుకుంటాను తండ్రీ" అంటా సామికొండకల్లా మల్లుకోని మొక్కుకున్నాను.

"దేవుడుండాడు వానపడకుండా యాడికి పోతింది" అంటా మాయమ్మ గొడ్లకొట్టంలోకి పోయింది. నేను మోడాల్ని చూస్తా నిలబడితి.

"ఏందిరా నాయాల, ఆకాసం కల్లా ఎగమల్లుకోని జూస్తా వుండావు?" అంటా ఎవరో బుజంమీద చెయ్యేసిరి. తిరిగి చూస్తి.

మా కిష్టమామ. రంగం పేటనుంచి పొద్దున్నే మా ఊరికి బస్సుండాది, దానికి వచ్చినట్టుండాడు.

"ఇప్పుడేనా రావడం మామా? అత్తా, పిల్లోల్లు బాగుండారా?" అని అడిగితి.

"మీ అత్తకేమబ్బా గుండ్రాయి మాదిర్తో వుండాది" అని అన్నేడు కిసకిసా నవ్వతా.

"అమా... ఎవురొచ్చినారో సూడు" అంటా మాయమ్మను పిలిస్తి.

గొడ్లకొట్టంలో చెత్తవూడ్చేది ఇడిసిపెట్టేసి వచ్చింది. మా మామను చూసి "ఊర్లో అంతా బాగుండారాన్నా? మా వదినా, పిల్లకాయలు" అని అడిగింది.

"ఆ.... ఆ... అంతా బాగేగాని, నువ్వేంది సెల్లె కట్టెపుల్లయ్యి పోయినావు" అన్నేడు మాయమ్మను చూసి.

"వారంరోజులు పట్టుకొన్నె జొరం ఇడసలేదు. ఈ పొద్దే అట్టాలేసి తిరగతా వుండాను" అని చెప్పింది మాయమ్మ.

మాయమ్మ, మా మామ మాట్లాడుకొంటా ఇంట్లోకి పోయినారు. నేను గొడ్లకొట్టంలోకి పోయి దూడను వొదిలినాను.

అది పరిగెత్తాపొయ్యి ఆవు పొదుగును గుద్ది గుద్ది పాలు తాగతా వుండాది.

చెంబు ఎత్తకరాను ఇంట్లోకి పోతి.

"పొయ్యి ముట్టించుమా, పాలు పిండుకోని వస్తాను. మామకు కాపీ పెడుదువు"

**End of Preview.**

**Rest of the book can be read @**

**http://kinige.com/kbook.php?id=1338**

* * *